నమస్తే తెలంగాణ

# విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ



అబిడ్స్ : బాలికా సాధికారత కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మిడ్ టౌన్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని సరోజినీ నాయుడు వనితా మహా విద్యాలయ విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. సైకిల్ రైడింగ్‌పై శిక్షణ ఇచ్చేందుకు ఉపయోగించవచ్చని రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మిడ్ టౌన్ ప్రెసిడెంట్ రోటేరియన్ అమర్‌దీప్‌సింగ్, సెక్రటరీ హాజీరా అదీబ్ తెలిపారు. రోటరీ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పోలియో నిర్మూలన, సామాజిక కార్యక్రమాలకు సహకారం అందిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభన మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మిడ్‌టౌన్ సైకిళ్లు అందించేందుకు సహకారం అందించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, మాల్తి, రినీష్ పాల్గొన్నారు.

30/01/2025 | Hyderabad | Page : 8
Source : https://epaper.ntnews.com/